క్లుప్తంగా

31 నుంచి జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

ఎల్లారెడ్డిపేట: ఈనెల 31నుంచి జరిగే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జిల్లానుంచి 17మంది వెటరన్ క్రీడాకారులు ఎంపికై నట్లు చీఫ్ పాట్రన్ ఎల్లాల రవిరెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 4,5న హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో 17మంది పురుషులు, మహిళల విభాగంలో ప్రతిభ కనబర్చి 12 పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఈనెల 31న ఫిబ్రవరి 1,2 తేదీల్లో కేరళ రాష్ట్రంలోని త్రిచూర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. క్రీడాకారులను రవిరెడ్డితో పాటు జిల్లా కార్యదర్శి చింతలపల్లి మునీందర్ రెడ్డి అభినందించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



వేములవాడరూరల్: మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరా ఆత్మీయ భరోసా పథకాలపై అమలుచేస్తున్నందుకు కృతజ్ఞతగా బుధవారం ఎదురుగట్ల గ్రామంలో క్షీరాభిషేకం స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, బీసీసెల్ అధ్యక్షుడు వంగపల్లి మల్లేశం, బొడ్డు రాములు, దాసె కొమురయ్య, చిలుక ప్రభాకర్, హరినందన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అశీల శేఖర్, నరేష్, చింతలపూడి రాజు, నర్సయ్య, ఎల్లయ్య, శ్రీకాంత్, రాజు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



లహరిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

బోయినపల్లి: మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో 9వ తరగతి చదువున్న కే.లహరి ఇంగ్లిష్ ఒలంపియాడ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ బుధవారం తెలిపారు. సిరిసిల్ల గీతానగర్ హైస్కూల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో రెండో బహుమతి సాధించడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్లు తెలిపారు. లహరిని ప్రిన్సిపాల్ రఘునాథ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్, ఉపాధ్యాయులు కటుకం రాజు, తిరుమల్ తదితరులు అభినందించారు.

లింగంపేటలో 'పోలీస్ అక్క'



చందుర్తి: మండలంలోని లింగంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పోలీస్ అక్క కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు సైబర్ క్రైమ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, షీటీం, 100 డయల్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

వేములవాడ అర్బన్: పట్టణంలోని టీఎస్ బిల్డింగ్, కన్‌స్ట్రక్షన్ వర్కర్ యూనియన్, ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 21న జరిగే మూడవ మహాసభను విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కడారి రాములు అన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులున్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వీర్నపల్లి: ఫిబ్రవరి 5,6వ తేదీల్లో జిల్లాలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాలుగో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపెల్లి మనోజ్‌కుమార్ మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పట్టించుకోవడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయయిలను విడుదల చేయాలన్నారు. మహాసభలను జిల్లాలో విద్యార్థులు మేధావులు విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కిరణ్, ప్రణయ్, వర్షిత్, ప్రవీణ్, వినయ్, జశ్వంత్ తదితరులున్నారు.

వేములవాడఅర్బన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిబ్రవరి 5,6 జరిగే ఎస్ఎఫ్ఐ నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలన్నారు. కళాశాలలో విద్యార్థులకు మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలన్నారు.

మళ్లీ దరఖాస్తు చేసుకోండి



కోనరావుపేట: నిమ్మపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ : మాట్లాడుతున్న వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి



వీర్నపల్లి : భూక్యతండాలో గ్రామసభలో పాల్గొన్న అధికారులు



సిరిసిల్లటౌన్: వార్డు సభలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కళ

• ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్లటౌన్/వేములవాడ/చందుర్తి/వేములవాడ అర్బన్/ వేములవాడరూరల్/ తంగళ్లపల్లి/ బోయినపల్లి/ ఎల్లారెడ్డిపేట/ ముస్తాబాద్/ గంభీరావుపేట/ వీర్నపల్లి:/ఇల్లంతకుంట/కోనరావుపేట: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లిలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించగా హాజరై మాట్లాడారు. ఈనెల 26 నుంచి నాలుగు పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. జాబితాలో పేర్లు లేకుండా మళ్లీ ద రఖాస్తు చేసుకోవాలన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతుభరోసా అందుతుందని విప్ పేర్కొన్నారు.

• అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. 10వ, 34 వ వార్డుల్లో ప్రజా పాలన వార్డు సభలు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి లావణ్య, కౌన్సిలర్ సభ్యులు బొలుగం నాగరాజ్, దార్ల కీర్తన సందీప్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి, సీపి కృష్ణ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

• వేములవాడ పట్టణంలోని 9, 11, 16వ వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి పాల్గొన్నారు. కమిషనర్ అన్వేష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

• చందుర్తి మండలంలోని నర్సింగపూర్‌లో లబ్ధిదారులను గ్రామసభలోనే ఎంపిక చేయాలంటూ పట్టుబట్టారు. బండపల్లిలో ఎక్కులదేవి మల్ల య్య ఎన్నిసార్లు రేషన్‌కార్డుకు దరఖాస్తు ఇచ్చినా రావడం లేదని అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఆశిరెడ్డిపల్లె, కిష్టంపేట, లింగంపేట, కట్టలింగంపేట లో పేర్లు ఎందుకు లేవంటూ అధికారులను ప్రశ్నించారు.

• వేములవాడ మండలం మారుపాక, కొడుముంజ, చింతాల్‌ఠాణాలో గ్రామసభలు నిర్వహించారు.

• వేములవాడ రూరల్ మండలం మల్లారం, ఎదురుగట్ల, చెక్కపల్లి, నూకలమర్రిలో గ్రామసభలు కొనసాగాయి. అధికారులు ఎంపికైన వారి పేర్లను చదివి వినిపించారు.

• కోనరావుపేట మండలంలోని కనగర్తి, ధర్మారం, మల్కపేట, రామన్నపేట, శివంగాలపల్లి, కమ్మరిపేటతండా, గొల్లపల్లి(వట్టిమల్ల)లో గ్రామసభలు నిర్వహించగా ప్రజలు అధికారులను నిలదీశారు. ఇదివరకు ప్రజాపాలనలో దరఖాస్తులు అందించినా మళ్లీ ఎందుకు అడుగుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ధర్మారం, కనగర్తి, మల్కపేట గ్రామాల్లో రసాభాసగా మారింది.

• తంగళ్లపల్లి మండలంలోని మండెపల్లిలో గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో సిరిసిల్ల సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్‌ను వేదికపైకి ఆహ్వానించకుండా కాంగ్రెస్ నాయకులను కూర్చోబెట్టారు. దేవదాస్‌కు స్టేజీకి చివరగా ఎండలో కుర్చీవేయడంతో ఆయన కాసేపు కూర్చుని అక్కడినుంచి వెళ్లిపోయారు.

• ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రజలు లబ్ధిపొందాలని జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్‌బేగం కోరారు. వెంకటాపూర్ గ్రామసభలో మాట్లాడారు. రెండోరోజు పదిర, రాగట్లపల్లి, వెంకటాపూర్, బండలింగంపల్లి, బుగ్గరాజేశ్వరతండా, రాచర్లగొ ల్లపల్లిలో గ్రామసభలు నిర్వహించారు. బండలింగంపల్లిలో ప్రభుత్వ భూముల విషయంలో నెలకొన్న వివాదంపై గ్రామస్తులు అధికారులను నిలదీశారు

• ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై మాజీ సర్పంచ్ జితేందర్‌గౌడ్ అధికారులను నిలదీశారు. ముస్కానిపేట, దాచారం, రేపాక, గొల్లపల్లి, రహీంఖాన్ పేట, కందికట్కూర, వెల్జీపూర్‌లో గ్రామసభలు జరిగాయి.

• బోయినపల్లి మండలంలోని అనంతపల్లిలో జరిగిన గ్రామసభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లిస్ట్ చదవగా అందులో భూమి ఉన్నవారే చాలామంది ఉన్నారని వారికి రూ.12 వేలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఆర్థికంగా ఉన్నవారికే రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. తహసీల్దార్ కాలె నారాయణరెడ్డి మాట్లాడుతూ కొందరి అనర్హుల పేర్లను గ్రామసభలోనే తొలగించినట్లు తెలిపారు. ఉపాధిహామీ జాబ్ కార్డు ఉండి 20 రోజులు పనులు చేస్తేనే ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అర్హులని ముందే ఎందుకు చెప్పలేదని పలువురు జగ్గారావుపల్లి గ్రామసభలో అదికారులను ప్రశ్నించారు.

• ముస్తాబాద్ మండలం ఆవునూర్‌లో పథకాల్లో అర్హులను జాబితాను సరిగా ఎంపికచేయలేదంటూ అధికారులను నిలదీశారు.

• గంభీరావుపేట మండలంలోని ముచ్చర్ల, రాజేశ్వర్‌రావునగర్, దేశాయిపేట, దమ్మన్నపేట, శ్రీగాధ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు.

• వీర్నపల్లి మండలంలోని మద్దిమల్ల తండా, భూక్య తండా, బావుసింగ్‌నాయక్‌తండా, కంచర్ల, ఎర్రగడ్డతండా, లాల్‌సింగ్‌తండా, గర్జనపల్లి, వనపల్లిలో గ్రామసభలు జరిగాయి. భూక్యతండా గ్రామ సభలో ఇళ్లు ఉన్నవారికే ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేర్లు ఉన్నాయని గిరిజనులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మద్దిమల్లతండాలో తమ పేర్లు రాలేదని అసహనం వ్యక్తం చేశారు.



ఛీ.. ఇదేం చెత్తశుద్ధి

సిరిసిల్ల: స్వచ్ఛ సిరిసిల్లగా జాతీయస్థాయిలో రెండు పర్యాయాలు అవార్డు పొందింది. ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించే సిరిసిల్ల పట్టణంలో ఇటీవల చెత్తశుద్ధిపై చిత్తశుద్ధి కరువైంది. పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో ప్రధాన డ్రెయినేజీ కాల్వ పక్కనే ఇలా చెత్తను పోశారు. నిత్యం ఆటోలు, ట్రాక్టర్లతో తడి, పొడి చెత్తను సేకరించే పట్టణంలో ఇలా బహిరంగంగా చెత్తను పోయడం చర్చకు దారితీసింది. చెత్త రోడ్డుపై పారబోసిన వారిని గుర్తించి, జరిమానాలు విధించే చిత్తశుద్ధి కరువైందనే విమర్శలు వస్తున్నాయి.

ఎస్పీకి సన్మానం



ఎస్పీ అఖిల్ మహాజన్‌ను సన్మానిస్తున్న ఆది శ్రీనివాస్

రుద్రంగి: మండలకేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ వేదికపై ఎస్పీ అఖిల్ మహాజన్ పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సన్మానించారు.

గుంతను పూడ్చిన అధికారులు

సాక్షి స్పందన

బోయినపల్లి: బోయినపల్లి నుంచి రామన్నపేట వెళ్లేదారిలో రోడ్డుపక్కన మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీతో పెద్ద గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. 'ప్రమాదమని తెలిసినా పట్టించుకోరా..?' అనే శీర్షికన మంగళవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.



తాగునీరు అందించాలని నిరసన

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రలోని బీసీకాలనీలో తాగునీటి కోసం మహిళలు బుధవారం ఆందోళనకు దిగారు. కొంతకాలంగా కాలనీకి తాగునీటి పైపులు ధ్వంసమై నీరురావడం లేదన్నారు. కాలనీవాసులు పంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. వేసవి రాకముందే నీటికష్టాలు మొదలయ్యాయని, తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు ముందుకు రాకపోవడంతో మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. పంచాయతీ అధికారులు, పోలీసులు అక్కడికి చేరుకొని మరమ్మతు చేపట్టి తాగునీరు అందిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు.

సంక్షిప్త వార్తలు

● ప్రజాపాలనలో అధికారుల నిర్లక్ష్యం

సిరిసిల్లటౌన్: ప్రజా పాలనలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సభల్లో గతంలో అర్హులైన జాబితాను నోటీసు బోర్డులపై పెట్టడం లేదన్నారు. వివిధ పథకాలకు సంబంధించిన అర్హుల జాబితాను బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షుడు చికోటి అనిల్ కుమార్, కోశాధికారి దేవదాస్, పోశెట్టి, చింతకింది సతీశ్, ఎండీ మేరాజ్ పాల్గొన్నారు.

● క్యాలెండర్ ఆవిష్కరణ

సిరిసిల్లటౌన్: టీఎస్‌జీహెచ్ఎంఏ డైరీలు, క్యాలెండర్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. కార్యక్రమంలో టీఎస్‌జీహెచ్ఎంఏ జిల్లా అధ్యక్షుడు జోగినపల్లి అనురాధ, ప్రధాన కార్యదర్శి లకావత్ మోతిలాల్, చందుర్తి మండల బాధ్యులు శరత్ చంద్ర, సత్యనారాయణ, బన్నాజీ, కిషన్, శ్రీనివాస్, మంజుల, ఇతర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సదానందం, శ్రీధర్ రాజ్, మంజుల, సునీత రాణి, అరుణ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

● రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఇల్లంతకుంట: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్జీపూర్ గ్రామానికి చెందిన అట్ల నాగభూషణం బైక్‌పై ఇల్లంతకుంట వైపు వెళ్తుండగా ఇల్లంతకుంట నుంచి వల్లంపట్లకు వెళ్తున్న గూడ సురేశ్ బైక్ రహీంఖాన్‌పేట సమీపంలో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు 108కి సమాచారం అందించగా చికిత్స నిమిత్తం వారిని జిల్లా ఆస్పత్రికి తరలించారు. నాగభూషణం పరిస్థితి విషమంగా ఉండగా సిరిసిల్ల నుంచి సిద్దిపేట ఆస్పత్రికి అక్కడినుంచి హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించినట్లు బంధువులు పేర్కొన్నారు.

● కార్యవర్గం ఎన్నిక

ముస్తాబాద్: మండల ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తెర్లుమద్దికి చెందిన కొమ్మెట రాజు, గౌరవాధ్యక్షుడిగా సుంచు మల్లయ్య, ఉపాధ్యక్షులుగా నాగరాజు, మాదూరి కిషన్, దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా మంద కిషన్, కార్యదర్శులుగా టి.ప్రభాకర్, రాజు, దేవరాజు, సంయుక్త కార్యదర్శులుగా రాజమల్లు, కనుకయ్య, దుర్గయ్య, ప్రచార కార్యదర్శులుగా మహేందర్, దేవయ్యలు ఎన్నికయ్యారు.

● నిరంతర విద్యుత్ అందించేందుకు కృషి

ఎల్లారెడ్డిపేట: గ్రామాల్లో వ్యవసాయ సాగుకు నిరంతరం విద్యుత్ అందించేందుకు కృషి చేస్తున్నట్లు సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి అన్నారు. మండలంలోని బండలింగంపల్లిలో వ్యవసాయ పొలాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం ప్రారంభించారు. సెస్ ఏఈ పృథ్వీధర్ గౌడ్, లైన్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, లైన్‌మెన్లు ప్రవీణ్, దేవయ్య, ఏహెచ్‌లు నవీన్, సతీశ్, మాజీ సర్పంచ్ సర్సాగౌడ్, నాయకులు ఆకుల మురళీగౌడ్, నర్సింలు, అంజిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

● పదవి విరమణ వయసు పెంపు ఆలోచనను విరమించుకోవాలి

కోనరావుపేట: పదవి విరమణ వయసు పెంపు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు కోరారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెన్షనర్ల చెల్లింపులు వాయిదా వేసేందుకు ఉద్యోగ విరమణ వయస్సు పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయం సరికాదన్నారు. పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని కోరారు. కేజీబీవీ, యూఆర్ఎస్, ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేలు ఇవ్వాలని, గురుకులాల పనివేళలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండమనేని మహేందర్ రావు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మ్యాక వెంకటేశం,గాలిపెల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

● 28న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

వేములవాడ: వేములవాడ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 28న ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు కటుకం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాశెట్టి శ్రీనివాస్, కోశాధికారి వారాల వెంకటకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ చేయించునే వారు తెల్లరేషన్ కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్, ప్లేటు, గ్లాసు, దుప్పట్లు వెంట తీసుకుని రావాలని కోరారు.

● ఉచిత వైద్యశిబిరం

గంభీరావుపేట: మండలంలోని సముద్రలింగాపూర్‌లో బుధవారం ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్యశిబిరం నిర్వహించారు. స్నేహ సోషల్ సేవా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పూజం భూమరాజం సహకారంతో శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయ, సింగిల్‌విండో డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబాద్: మండలంలలోని పోతుగల్–గూడెం గ్రామాల మధ్య వున్న కొండ చెరువు గట్టు రహదారి చెట్లతో మూసుకుపోయింది. ఈ దారి వెంట ప్రయాణించే ఐదు గ్రామాల ప్రజలు చెరువు కట్ట రహదారి చెట్లతో నిండిపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. నీటి పారుదల శాఖ అధికారులు స్పందించి దారిపైకి వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించాలని గూడెం, పోతుగల్ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : రవికుమార్, డీఈఈ, నీటిపారుదలశాఖ, సెల్‌నెంబర్ : 9963555560

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

గ్రావిటీ కెనాల్ పనులు పూర్తి చేయాలి



మంత్రి ఉత్తమ్‌కు వినతిపత్రం అందిస్తున్న లక్ష్మిపతి

బోయినపల్లి: శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు (ఎస్‌వైపీ) స్టేజ్–2 పనుల్లో భాగంగా గంగాధర మండలం నారాయణపూర్ చెరువు నుంచి గ్రావిటీ కెనాల్ ద్వారా బోయినపల్లి మండలం స్తంభంపల్లి లార్జ్ ట్యాంకు నింపే పనులు పూర్తి చేయాలని, మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పులి లక్ష్మిపతి, రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి గంగాధర మండలం నారాయణపూర్ గ్రామసభలో వినతిపత్రం అందించారు. ఎస్‌వైపీ జలాలతో స్తంబంపల్లి ట్యాంకు నింపితే వేములవాడ గుడి చెరువుకు, విలాసాగర్, నర్సింగాపూర్ చెరువులకు నీరు లభిస్తుందని 4వేల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు.

కల్వర్టులకు నిధులు మంజూరుచేయండి

విలాసాగర్ నుంచి కొదురుపాక వెళ్లే బీటీరోడ్డులో చెడిపోయిన కల్వర్టుల స్థానంలో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని విలాసాగర్‌కు చెందిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఏనుగుల కనుకయ్య మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందించారు. పీఏసీఎస్, డీసీఎంఎస్, డీసీబీ పాలకవర్గ చైర్మన్ పదవులకు ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందించారు.

సభను విజయవంతం చేయండి



నిమ్మపల్లిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కోనరావుపేట: ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే లక్షల డప్పులు– వెయ్యి గొంతులు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. మండలంలోని నిమ్మపల్లిలో సన్నాహక సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యక్రమానికి సంబంధించి ఈనెల 24న మరిమడ్లలో జరిగే సన్నాహక సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మల్యాల మనోజ్ మాదిగ, ఉపాధ్యక్షుడు మల్యాల వంశీ, నాయకులు గొర్రె సుధాకర్, డప్పుల భాస్కర్, మల్యాల మధుకర్, శాంతి, కార్తీక్, తిక్కల శేఖర్, అక్కనపల్లి శేఖర్, కుమ్మరి వేణు, దీపక్, డప్పుల దినకర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సఖీ సెంటర్‌కు యువతి

• ప్రేమ వివాహం చేసుకుని మాట మార్చిన వైనం

ఎల్లారెడ్డిపేట: తమ ప్రేమకు తల్లిదండ్రులు ఒప్పుకోలేదని ఆలయంలో వివాహంచేసుకున్న వారు అంతలోనే విడిపోయారు. రాజన్నపేట కృష్ణనాయక తండాకు చెందిన భానుప్రసాద్ హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కామారెడ్డి జిల్లా ఉగ్రవాయి భవానిపేట తండాకు చెందిన పుష్ప అక్కడే చదువుకుంటుంది. వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి పెళ్లి చేసుకున్నారు. రక్షణ కోసం బుధవారం ఎల్లారెడ్డిపేట పోలీసులను ఆశ్రయించారు. ఈ విషయం తెలుసుకున్న యువతి తల్లిదండ్రులు ఠాణాకు చేరుకొని ఆమెతో మాట్లాడారు. ప్రేమ వివాహంతో కలిగే మంచి, చెడులను వివరించడంతో పుష్ప మాటమార్చింది. పెళ్లి ఇష్టం లేదని చెప్పడంతో పోలీసులు యువతిని సిరిసిల్లలోని సఖీ సెంటర్‌కు తరలించారు. ఈ విషయంపై ఎస్సై రమాకాంత్‌ను వివరణ కోరగా ఇద్దరు మేజర్లు అయినప్పటికీ ఈ పెళ్లి ఇష్టం లేదని అమ్మాయి చెప్పడంతో సఖీ కేంద్రానికి తరలించినట్లు పేర్కొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు



గంభీరావుపేట: మండలకేంద్రానికి చెందిన ఎర్రొల్ల బాలనర్సు అనారోగ్యంతో హైదరాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు దివ్య, నవ్య ఉన్నారు. బుధవారం చిన్న కూతురు నవ్య తండ్రికి ఆమె తలకొరివి పెట్టింది. ఈ సంఘటన స్థానికులను కలచివేసింది. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాలనీవాసులు కోరారు. గ్రామాల్లో విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పిం

వాహనాల తనిఖీ



తనిఖీ చేస్తున్న పోలీసులు

చందుర్తి : మండలంలోని మూడపల్లి శివారులో పోలీసులు బుధవారం రాత్రి వాహనాల తనిఖీ చేశారు. సరైన వాహనపత్రాలు లేనివారికి జరిమానా విధించారు. అలాగే హెల్మెట్ లేని వారికి జరిమానా విధించారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో చందుర్తి ఎస్సై అంజయ్య, కానిస్టేబుల్స్‌లు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన



ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని పలు పెట్రోల్ బంకుల సిబ్బంది, కార్మికులకు బుధవారం ఎస్సై శ్రీకాంత్ గౌడ్ సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతా నిబంధనలపై వారికి వివరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం

రుద్రంగి : మండలకేంద్రానికి చెందిన సూర శృతి పురిటి నొప్పులతో బాధపడుతుండటంతో వేములవాడ ఆస్పత్రికి తరలిస్తుండగా చందుర్తి మండలం మల్యాలకు చేరుకోగానే అంబులెన్సులోనే మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.